www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 99 | మంగళవారం | 04, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం పాఠశాల స్థాయిలో చేసుకునే అవకాశం కల్పించాలి



హైదరాబాద్,వార్త వేదిక సూర్య): తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి యు టి ఎఫ్) రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్. వి), టి యు టి ఎఫ్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసం, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. హెచ్ వెంకటేశ్వరరావు తదితరులు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ ఎన్నికల అధికారి సత్యవాణిను కలిసి గతంలో జిల్లా కలెక్టర్లు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రచారంలో పాల్గొనవద్దని ఒకవేళ పాల్గొంటే సస్పెన్షన్ విధిస్తామని ఉత్తర్వులు ఇచ్చినారు. దీనిపై ఎన్నికల అధికారిని వివరణ కోరగా దానికి ఎలక్షన్ కమిషన్ కు ఎలాంటి సంబంధం లేదని, ప్రస్తుతం ఎలక్షన్ పరిధిలోకి వచ్చినందున ముగ్గురు రిటర్నింగ్ అధికారు(ఆర్ ఓ)లకు తగిన ఆదేశాలు ఇస్తామని రిటర్నింగ్ అధికారుల పర్మిషన్ తీసుకొని ప్రచారం చేసుకోవాలని తెలపడం జరిగింది.

# ప్రతి ఒక్కరికీ అందుబాటులో విద్య

- ఇందిరమ్మ పాఠశాలల ఏర్పాటు
- మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



సిద్దిపేట,ఫిబ్రవరి 3(వార్త వేదిక సూర్య): తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని సోమవారం వర్గల్ మండల కేంద్రంలోనీ శ్రీ విద్య సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధితో పాటుగా దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు మీరు ఒక పూట శ్రమపడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించాలని అన్నారు. ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యాకు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో అటు బాసర ఇటు వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయాలు మన ప్రాంతంలో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తరపున దేవాలయాల అభివృద్ధికి కానీ దేవాలయాలకు సంబంధించిన విద్యాలయాలకు అభివృద్ధికి సంభందించిన విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాలకార్మికులుగా చేర్చే ప్రయత్నం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రధాన రాజకీయ పార్టీ పెద్దలు కులగణనలో వివరాలు ఇవ్వలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో ఎమ్మెల్సీ కవిత తప్పా ఎవరూ వివరాలు ఇవ్వలేదని చెప్పారు. సర్వే కోసం వెళ్లిన వాళ్లపైకి కుక్కలను వదిలిన వారూ ఉన్నారని అన్నారు. సహాయ నిరాకరణ లాగా కొందరు కావాలని వివరాలు ఇవ్వలేదని చెప్పారు. కులగణనపై అన్ని రాజకీయ పార్టీలు తమ స్టాండ్ ఏంటో తెలియజేయాలని చెప్పారు. గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బలహీన వర్గాల కోసం రేపు అసెంబ్లీలో అన్ని పార్టీలు తమ వాదన వినిపించాలని అన్నారు. కులగణన ఒక ఉద్యమం లాగా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఎవరు ఎంత అనే లెక్క తేలిందన్నారు.

క్యాబినెట్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. చేసి చూపించామన్నారు. కులగణన అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కులగణన కోసం పోరాటం చేసిన వారందరిని ప్రశంసించారు. ప్రభుత్వం నిర్ణయం నుంచి నివేదిక దాకా కులగణన పక్రియలో భాగం అయినందుకు గర్వంగా ఉందన్నారు. బీసీ సోదరులందరూ రేపు ఉత్సవాలు జరపాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రేపు అసెంబ్లీకు రావాలని కోరారు. బీసీలకు న్యాయం జరగాలని కోరుకుంటే కేసీఆర్ రేపు అసెంబ్లీకి వస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

హైదరాబాద్,ఫిబ్రవరి3(వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవ హారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది.

ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.




## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి 3(వార్త వేదిక సూర్య): డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

# రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

- తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వార్త వేదిక సూర్య): తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.



## అంగన్‌వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలి

### కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(వార్త వేదిక సూర్య): తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్‌లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలు చేస్తున్న స్కీమ్‌ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని కేంద్ర మంత్రికి వివరించారు సీతక్క.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

### మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

గండిపేట్(వార్త వేదిక సూర్య): రక్తదానం ప్రాణదానంతో సమానం అని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. కృషి ఫౌండేసన్ ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మి కాలనీ కమ్యూనిటీహాల్‌లో సోమవారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ రూపారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిభిరానికి సీతారాం



ధూళిపాళ ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఎర్ర రక్త కణాలతో రుగ్మత బాధిత, తలసేమియా బాధిత పిల్ల సహాయం కోసం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, సంగం శ్రీకాంత్, రవిసాగర్, ఎల్లస్వామి, భానుచందర్, షేక్ ఆరీఫ్ తదితరులు రక్తదానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు నమ్రతారెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాయుడు, సుమనళిని, అందె లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, దిలీప్ క్కకడ్‌లు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

# ఘనంగా అనంత్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య): అనంత్ డైమండ్స్ తెలంగాణ ఫ్లాగ్‌షిప్ షోరూమ్‌ను మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ శైలజా కిరణ్, హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ AP కమీషనర్ రేఖా రాణి తోపాటు అనంత్ డైమండ్స్ అధినేత వెంకట భాను ప్రకాష్, విష్ణు ప్రియ కలసి రోడ్ నెం.46A, జూబ్లీహిల్స్‌లో ప్రారంభించారు.

ఈ సందర్భంగా శైలజ కిరణ్ మాట్లాడుతూ.. కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలరని అన్నారు. హార్డ్ వర్క్ చేయడం ద్వారానే భాను ప్రకాష్ విష్ణుప్రియ డైమండ్ రంగంలో రాణిస్తున్నారని ఆమె ప్రస్తావిం చారు. 13 సంవత్సరాల క్రితం విజయవాడలో తొలి బ్రాంచ్ ప్రారంభించి, అక్కడ నుంచి అంచలంచ లాగా ఎదుగుతూ ఇవాళ హైదరాబాదులో బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. వాళ్ళకంటూ ఒక ప్రత్యేకమైన డిజైన్తో మంచి నాణ్యమైన ఆభరణాలను అందిస్తూ ఈ రంగంలో రాణించడం అభినందనీయం అని పేర్కొన్నారు.

అనంతరం రేఖ రాణి మాట్లాడారు. అనంత్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో అధునాతన క్రియేషన్స్ ఇది కొత్త తరం ఆధునిక వధువుల కోసం గోల్డ్, డైమండ్స్‌లో మనకి అనుగుణంగా తయారు చేయబడతాయి, ప్రతి రాయి యొక్క ఆకృతిని అనుభవజ్ఞులైన చేతితో జాగ్రత్తగా అధ్యయనం చేసి ఉత్తమ గ్రేడ్ ఏ వజ్రాలను ఎంచుకొని మన అభిరుచికి అదునుగా డిజైన్ చేసి ఇవ్వడంలో అనంత డైమండ్స్ ప్రత్యేకం అని తెలిపారు. వెంకట భాను ప్రకాష్ మాట్లాడుతూ విజయవాడలో పదమూడు సంవత్సరాలు మా అనుభవం తో ఇపుడు హైదరాబాద్‌లో మా షోరూం అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

మీరు కట్, క్లారిటీ, కలర్ మరియు క్యారెట్



సైన్స్‌లో పాజ్‌లో ఈ రాళ్లను ఒక అద్భుతమైన కళాఖండంగా, మిరుమిట్లు గొలిపే విధానంలో పొందుపరిచినఅద్భుతమైన కళాత్మకతను పరిశీలించండి అని తెలిపారు.






## ఉపాధి పొందడం, మరికొందరికి ఉపాధి కల్పించడం గొప్పవిషయం

### - కాంగ్రెస్ నేత విప్లవ్ కుమార్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** నిరుద్యోగ యువకులు తాము ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడం గొప్ప విషయమని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల కుమార్ గౌడ్ తెలిపారు. మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి టైర్స్ మల్టీ బ్రాండెడ్ షోరూంను సోమవారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షోరూం యజమానులు తోర్పునూరి సాయి, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా, నాయకులు కొరగోని లింగస్వామి, తోర్పునూరు మల్లేశం, కుక్కల నరసింహా, తోర్పునూరు నరసింహ, చెవ్వగొని వెంకటేశం, తోర్పునూరి రవి, లింగస్వామి, కొండూరి సత్యనారాయణ, పబ్బు శ్రీకాంత్, బాలగోని నరసింహా, చెరుకు అశోక్, బుడ్డ సురేష్, ఉష్కాగుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం 2025 - 2026 బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం చౌటుప్పల్ పట్టణంలో బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, అసెంబ్లీ



కన్వీనర్ దూడల బిక్షం, ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం, చినుకుని మల్లేశం, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడారి ఐలయ్య, ఊడుగు యాదయ్య, అల్మాస్ పేట గౌతమ్ మిర్యాల రవి, గట్టు మొగులయ్య, బుడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా అసోసియేషన్ అధ్యక్షునిగా వెంకటేష్, కార్యదర్శిగా లింగస్వామి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ కిరాణా అసోసియేషన్ సభ్యులు సోమవారం సమావేశమై నూతన కమిటీ ఎన్నికలు జరుపుకున్నారు. నూతన అధ్యక్షునిగా కామిశెట్టి వెంకటేష్, సెక్రెటరీగా లింగస్వామి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, లింగస్వామి లు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన గోశిక సత్యనారాయణ, వీసం చంద్రారెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, ఢిల్లీ శంకర్ రెడ్డి కామిశెట్టి భాస్కర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ల శ్రీనివాస్, రమేష్, కృష్ణమూర్తి, వీరోజి ప్రభాకర్, ఉప్పల కృష్ణ, మహేందర్ రెడ్డి, వెంకట్ నర్సయ్య, శీను, నరసింహ, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తాజా మాజీ వైస్‌చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు లను సోమవారం కొట్టడంలోని పీర్ల కొట్టబోత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాల్





కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వార్డుల అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసి ప్రజలను ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ముజావర్ బాబా, కమిటీ అధ్యక్షుడు పాశం రామరాజు, తూర్పునూరు మల్లేశం, మలిగే లింగస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అడ్మిషన్లను ప్రారంభించిన పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
వసూళ్లే ధ్యేయంగా అక్రమంగా అడ్మిషన్లకు తెరలేపిన ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో అడ్మిషన్లు ప్రారంభించిన ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల ఇంచార్జి విద్యాధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే వసంత పంచమి పేరుతో అక్రమంగా అడ్మిషన్లను ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికే చౌటుప్పల్ లోని పలు ప్రైవేటు పాఠశాలలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలను వసూలు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

డబ్బులే ప్రధాన ఎజెండాగా చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ చైతన్య, అంబిటస్, శ్రీ గాయత్రి తదితర ప్రైవేటు విద్యాసంస్థలు 2024-25 విద్యాసంవత్సరం పూర్తి కాకముందే విద్యార్థుల నుంచి వసంత పంచమి పేరుతో నూతన అడ్మిషన్లు ప్రారంభించారని ఆయన ఆరోపించారు. విద్యార్థుల నుంచి ముందే సంబంధిత పత్రాలను తీసుకుంటారని, ఆ విద్యా సంస్థ ప్రవర్తన



నచ్చక ఇతర విద్యాసంస్థలలోకి వెళ్లడం కోసం ప్రయత్నిస్తే, వెళ్లనివ్వకుండా వివిధరకాలుగా ఇబ్బంది పెట్టే అవకాశం ఉందన్నారు.

విద్యా సంవత్సరం పూర్తికాక ముందే విద్యార్థుల నుంచి అడ్మిషన్లను తీసుకుంటున్న విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిచో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు దాసరి ప్రకాష్, నాయకులు రాకేష్, శివ, నందు, అఖిల, శిరీష, ఆఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు సహాయోగ్ గోశాలలో జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ డీసీపీ ఫిర్యాదు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చెల్లూరు గ్రామంలోని సహాయోగ్ గోశాలలో నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాలుగా గోశాలను నిర్వహిస్తున్నారు గోశాలను సందర్శించుటకు వచ్చే గో ప్రేమికులను ఎవరిని గోశాలలోకి అనుమతించడం లేదు సేవ పేరుతో గోమాఫియాకు పాల్పడుతున్నారని అనుమానాలు బలపడుతున్నాయి అక్కడ ఉన్నటువంటి గోవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని మరియు అక్రమ రవాణా చేస్తూ పలుమార్లు పట్టు పట్టుబడినా కూడా వారి వ్యవహార శైలి మారడం లేదు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గోరక్షకులు మరియు పోలీసులు పట్టుకున్న గోవులను ఈ చెల్లూరు గోశాలకు తరలిస్తున్నారు.. కానీ వారు గోప్రేమికులకు మరియు రైతులను గోవులను వితరణ చేయడం లేదు. వారు వారి యొక్క ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు గోఅక్రమాలకు పాల్పలడుతుం డడంతో యాదాద్రి భువనగిరి జిల్లా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈ గోశాలపై విచారణ జరిపి చట్టరిత్య చర్యలు తీసుకోవాలని సోమవారం డిసిపి ఫిర్యాదు అందజేశారు... ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోకల సందీప్ విశ్వహిందూ



పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ కోశాధికారి చామ రవీందర్ లీగల్ సెల్ కన్వీనర్ వేణు విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్ బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్ పట్టణ కన్వీనర్ నమిల నవీన్ విహెచ్పి భువనగిరి మండల సహకారిదర్శి రెడ్డబోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రైతుల్లో అవగాహన

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ పరిసర ప్రాంత గ్రామాల రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం నిర్వహించాల్సిన ఆందోళనలపై రైతులలో అవగాహన కల్పించడం కోసం సోమవారం మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి సభ్యులు రైతులకు అవగాహన కల్పించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన దేవలమ్మ నాగారం గ్రామంలో గ్రామ కమిటీ వేసుకొని తదుపరి జరగబోయే కార్యక్రమానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ప్రభుత్వాన్ని శాంతి యుతంగా ఒప్పించి సాగు నీళ్ళని సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర కుంట్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ, బూడిద జగన్ మోహన్ రెడ్డి, ఏసూరి నరసింహ, జక్క యాదిరెడ్డి, దోనూరు రాజిరెడ్డి, సురుకంటి కాంతిసత్తి రెడ్డి, ఏనుగు సత్తిరెడ్డి, బద్దం శివరెడ్డి, వరకాంతం లింగారెడ్డి, సురుకంటి మల్లారెడ్డి, సిల్వేరు సత్తయ్య పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అమనగల్లు, ఫిబ్రవరి 2,(వార్త వేదిక సూర్య):**
కడ్తాల మండలం ముద్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985-86 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆమన గల్లు మండలం అయ్య సాగర్ క్షేత్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలు, వివిధ హెూదాలలో ఉన్న బాల్య మిత్రులంతా సమ్మేళనంలో కలుసుకొని తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరి కొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతికి కారణమైన ఆనాటి ఉపా ధ్యాయులు పి.యాదయ్య ,వి.సూర్యప్రకాష్, జి .రాంరెడ్డి , బి.మోహన్ సింగ్‌లను పూలమాలలు శాలువాలతో సత్కరించి గురుభక్తిని చాటు కున్నారు.

పాఠశాల అభివృద్ధికి తమ వంతు చేయూతనందించాలని




సేవా కార్యక్రమాలలో తమ వంతు పాలుపంచుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వీరారెడ్డి, తిరుమలేష్, వేణుగోపాల్, చంద్రయ్య, గిరిజా, వనజ , యాదయ్య, వేణుగోపాల్ ,రామచంద్రయ్య వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్ ,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రమణ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### - కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
హస్తినాపురంను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక అన్నారు డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీలో జిహెచ్ఎంసి నిధుల నుండి20 లక్షలతో సిసి రోడ్డు పనులకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అధికారులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కోలనీలో మిగిలి ఉన్న రోడ్లను త్వరలో నిర్మించనున్నట్లు తెలిపారు కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర్ రెడ్డి కాంతారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాము మమతా మల్లేష్ గౌడ్ మురళి గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



విజయభాస్కర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక బడ్జెట్ 2025ను వ్యతిరేకిస్తు బడ్జెట్ కాపీల దగ్ధం

**గండిపేట్ (వార్త వేదిక సూర్య):**
రైతు రుణమాఫీ చేయాలని, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. కాటేదాన్ చౌరస్తాలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల సీనియర్ నాయకులు ఎస్.రామ్మోహన్‌రావు అధ్యక్షతన కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక బడ్జెట్ 2025ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ, బడ్జెట్ కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన రుద్రకుమా మాట్లాడుతూ దేశాభివద్ధిని



బలహీనపరిచే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అన్ని రంగాల కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిదది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా బడ్జెట్‌లో తెలంగాణకు సున్న బడ్జెట్ కేటాయించడం దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.సి.కె.భాస్కర్, కాలే రాజు, సచిన్, దత్తు, శశికాంత్, లక్ష్మణ్, యాదగిరి, మల్లేష్, నర్సింహ్మా, నరహరి, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ శిశుమందిర్‌లో వసంత పంచమి పూజలు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** శివరాంపల్లిలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సకల విద్యలకు ఆది దేవత సరస్వతీ మాత జన్మదినం సందర్భంగా మాఘశుద్ధ పంచమి అయిన వసంత పంచమి పురస్కరించుకోని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గాయత్రీ యజ్ఞం నిర్వహించి అనంతరం 44 మంది చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భాగ్య నగర్ విభాగ్ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్, గుమ్మడి రామచంద్రారెడ్డి, పాఠశాల అధ్యక్షులు సదాచంద్రరెడ్డి, కమిటీ సభ్యులు కన్నడ జనార్ధన్‌రెడ్డి, చెరుకుపల్లి సింహారెడ్డి, వెంకటేష్‌గౌడ్, ప్రధానచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ కమ్యూనిటీ ఈవెంట్ ఉత్సవం

**- హాజరైన మాజీ కౌన్సిలర్ ఉషారాణి**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ఆరోగ్యం, పోషణ అవగాహన పెంచేందుకు పోషణ కమ్యూనిటీ ఈవెంట్ విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవర్నార్త్ మద్దతుతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గండిపేట్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పరిరక్షణను మెరుగుపరిచే ప్రయత్నాల్లో భాగంగా ఈవెంట్ నిర్వహిం చారు. ఈవెంట్‌లో ఏడు ఆహార సమూహాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు, వంట ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. గర్భీనీలు, లాక్టేటింగ్ తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా పెరగడం కోసం సరైన ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని ప్రదర్శించారు.




## హైదర్‌గూడ పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ శ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో సోమవారం వసంత పంచమి ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి పూజలు, హెూమాలు కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ



న్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసంతో పాటు భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.

సరస్వతీదేవి పేరిట పెన్‌ల పంపిణీ నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి.**

**గండిపేట్ (వార్త వేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో కోటాధి రూపాయలతో అభివృద్ధి పనులను నిర్వహిస్తు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

బృందా వన్ కాలనీలో నూతనంగా నిర్వహిస్తున్న సీసీ రోడ్డు పనులను



ఆయన పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 లక్షల రూపా యలతో ఈ రోడ్డు పనులను చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ నర్సింహ్మమూర్తి, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జి.పాండు, రావుల భాస్కర్, లక్ష్మి, శివ, సురేంద్రరాజు, మల్లేష్, నాగమణి, దయానంద్, యాదగిరి, శివరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు

**తొర్రూర్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** తోరూర్ మండలంలోని పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు..

కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే పుష్పగుచ్చాలు అందజేశారు..

ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ.. మా అభిమాన శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి .. మహిళా శక్తికరణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. వారు నాయకత్వంలో మహిళలకు విద్య, ఆర్థిక స్వావలంబన, ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి" అని కొనియాడారు. "మహిళా సంక్షేమానికి వారు తీసుకుంటున్న నిర్ణయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. నేడు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం మాకు గర్వకారణం" అని అన్నారు. సామాజిక సేవలో వారు చూపుతున్న నిబద్ధత వల్ల పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతోంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ఈరోజు నా జన్మదినాన్ని ఇంత ఘనంగా నిర్వహిం చిన మహిళా నాయకులకు, కార్యకర్తలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు. మహిళా శక్తి సమాజంలో మార్పును తీసుకురాగలిగే గొప్ప శక్తి అని. మహిళల అభివృద్ధి కోసం నేను నిరంతరం కృషి చేస్తాను. మా ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు మహిళల జీవితాల్లో వెలుగు నింపేలా ఉంటాయి" అని హామీ ఇచ్చారు. "మీరు ఇచ్చే మద్దతు, ప్రేమ నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది. మహిళల సాధికారత కోసం నా ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయి" అని అన్నారు..

ఈ వేడుకల్లో మహిళా నాయకులు, పార్టీ నేతలు, యువనాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని వేడుకను మరింత ఆనందంగా, ఉత్సాహంగా జరిపారు. స్వీట్లు పంపిణీ చేసి, ఎప్పటికీ ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి బరిలో టియుటిఎఫ్ అధికారిక అభ్యర్థిగా జంగిటి కైలాసం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి బరిలో టి యు టి ఎఫ్ అధికారిక అభ్యర్థిగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం గారిని ప్రకటిస్తూ నేడు టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ సందర్భంగా జంగిటి కైలాసం కి మద్దతు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ధార గణేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం దశరథ, నల్ల శోభారాణి, జాటోత్ లక్పతి, సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహీ, రాష్ట్ర కార్యదర్శులు జ్ఞానేశ్వర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంబళ్ల రాజు, హన్మకొండ జిల్లా ప్రధాన కార్య



దర్శి దామెర బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కెతావత్ బాబూలాల్ నాయక్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మహంకాళి గోవర్ధన్ చారి, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాబుల్‌రెడ్డినగర అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి పూజలు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా మానవ సేవే మాధవ సేవా ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ తరపున సరస్వతీ దేవి ఫోటో, బ్లాక్ బోర్డు, పలకలు పంపిణీ చేశారు. సరస్వతీ దేవి పూజ అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఏర్వకుమారస్వామి మాట్లా డుతూ అంగన్‌వాడీ కేంద్రాలు విద్యా ప్రారంభ కేంద్రాలుగా మారాలని, ఇవి సరస్వతీ నిలయాలుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అలాగే మౌలిక వసతుల అభివద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు ప్రసవ సేవలు, మూడు సంవత్సరాల పిల్లలకు ప్రాథమిక విద్యను అందిస్తారని, అయితే మౌలిక వసతుల కొరతతో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక



నాయకులు, యువజన నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హేమలత, కె.సంధ్య, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, స్థానికులు రక్షిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర ధారుఢ్యానికి ఎంతో ఉపయోగం

**- మణికొండ మున్సిపాలిటీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు**

**గండిపేట్ (వార్త వేదిక సూర్య):** క్రీడలు శరీర ధారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అత్తాపూర్‌లోని జర్మెంటిన్ ఆసుపత్రి ఎండి, చైర్మన్ జావేద్ జార్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ నవీన్‌కుమార్, జనరల్ మేనేజర్







సంతోష్, మణికొండ మున్సిపాలిటీ డివిజనల్ ఇంజనీర్ శివసాయిలులు అన్నారు. మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్కాపూర్‌లోని జయశంకర్ పార్కులో, మహాత్మాగాంధీ పార్కులో తెలంగాణ స్టేట్ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై పోటీలను ప్రారంఇంచారు.

ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన వారికి బహు మతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదిర్శ వి.శ్రీనివాస్‌రావు, అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యక్షులు హరిహరనాథ్‌రెడ్డి, నరహరిశాస్త్రీ, సీతారామ రాజు, రమేష్, రామిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, రాజు, అసిమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగణన సర్వేనివేదికలో బీసీల జనాభా శాతాన్ని తక్కువగా చూపారు : లింగంగౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** సమగ్ర కులగణన పూర్తి స్థాయిలో జరగలేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన సర్వే నివేదిక తప్పులతడకగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుంది. మా అంచనా ప్రకారం తెలంగాణ జనాభాలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉండాలి. గతంలో కంటే ఇప్పుడు బీసీ జనాభా తగ్గినట్లు చూపించారు. బీసీల కులాల వారీగా జాబితా ఇవ్వాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.









## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన తీగుళ్ళ రామహేశ్వర్ గౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ యువనేత తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం సీతాఫాల్మండి క్యాంప్ కార్యాలయంలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఆయనా కూడా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు అదేవిధంగా రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసూరి సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇంట్లోని చెత్తను కార్మికులకు అందించాలి

**- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజలు తమ ఇంట్లోని చెత్తను ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందజేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. 20వ డివిజన్ బాలాజీనగర్ కాలనీ, 21వ డివిజన్‌లోని సాయిబాబానగర్ కాలనీ, 22వ డివిజన్‌లోని



వినాయకనగర్ కాలనీలలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలిం చారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సుభాష్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి సోమ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి ఆరు ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ మూడు, ఇంజనీరింగ్, ఎంటమాలజీ, వెటర్నరీ, శానిటేషన్,




యూబీడీ సెక్షన్‌లకు సంబంధించిన ఫిర్యాదులు అందాయన్నారు. వీటిని వెంటనే సంబంధిత శాఖలకు సిఫారస్సులు అందజేశామన్నారు. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

**- రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజేందర్‌గౌడ్**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** వాహనాదారులు ట్రాఫిక్ నియమనిబంధనలను తప్పకుండా పాటించాల్సిన బాధ్యత ఉంటుందని రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం అజీజ్‌నగర్ చౌరస్తా, గండిపేట్ క్రాస్ రోడ్స్, మొయినాబాద్‌లలో ట్రాఫిక్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేని




వాహనాదారులు, సరైన పత్రాలు లేని వాహనాలు, త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ వాయిలేషన్ తదితర వాటిపై తనిఖీలు చేపట్టారు. అలాగే సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌లను నిర్వహించి పట్టుబడిన వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ,, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సుంకిశాల పరమేష్ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై వేలాదిగా తరలి రావాలి

**వలిగొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించు ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు, వేల గొంతుల మాదిగల సంస్కృతిక ప్రదర్శనకై మండలం నుండి వేలాదిగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర



ఉన్నత పాఠశాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డబ్బులు వేయి గొంతుల గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎల్బీనగర్ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరే మాదిగల భారీ సంస్కృతిక ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సలిగంజి బిక్షపతి మాదిగ, పోలెపాక శంకర్ మాదిగ, పొట్టోళ్ల రామనర్సు మాదిగ, జేరిపోతుల మల్లేష్ మాదిగ, చిట్యాల జహంగీర్ మాదిగ, మహేష్ మాదిగ, ఎస్సీ ఉపకులాల జిల్లా నాయకులు బేడ బుడగ జంగాల అధ్యక్షులు ఎదురుగట్ల యాదగిరి, దుబ్బ శ్రీకాంత్ మాదిగ, దుబ్బ భవాని మాదిగ, దుబ్బ బిందు మాదిగ, మానస మాదిగ, గణేష్ మాదిగ, కందుల నరేష్ మాదిగ, పోలెపాక శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం స్వామివారికి లక్ష బిల్వార్చన, శివ పంచాయతన యజ్ఞం



కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సీతారామచంద్రస్వామి పూజ, హనుమాన్ అభిషేకం, నవగ్రహ పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, నైవేద్య నివేదన భక్తులకు అన్న ప్రసాదం, సహస్ర దీపారాధన, స్వామివారి సేవా కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ , మున్సిపల్ మాజీ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, పాండురంగ స్వామి భజన మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రాల నరసింహ, పుప్పాల నాగేశ్వర్ , సిల్క్ యారెన్ అసోసియేషన్ అధ్యక్షుడు సురపల్లి రవీందర్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు భారత వాసుదేవ్, ధర్మకర్తల మండలి ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ,జిట్ట చంద్రమౌళి, మెరుగు యతినందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్ , పెండెం పాండు, బడుగు బాలమని , గుండు జయలక్ష్మి, దునక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా పడిపూజ

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 3, (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని దంతూరు గ్రామంలో ఎంపిటిసిల పోరం మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ స్వగృహంలో శివగురు స్వామి సుర్వి సత్యనారా



యణ గౌడ్ ఆధ్వర్యంలో 12 జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక అభిషేక పూజకార్యక్రమాలు,నిర్వహించి జ్యోతిర్లింగాలను వెలిగించారు. శివ స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం చేశారు.

ఈ కార్యక్రమంలో శివ గురు స్వామి, ఎర్ర అశోక్ , బాలా చారి, సుర్వి శివ , సిద్ధ గొని వెంకటేశం, లింగస్వామి, సైదులు గౌడ్, ఎర్ర కొండల్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జే.ఎల్ స్టేట్ టాపర్‌గా మోత్కూరు జడ్పి హైస్కూల్ పూర్వ విద్యార్థి బేతి మల్లేశందేపైచేయి

**కోర్టు ఆశ్రయించిన మొదటి ర్యాంక్ సాధించిన విజయం ఆనందంలో బాల్య మిత్రులు**



**మోత్కూరు (వార్త, వేదిక సూర్య):**
2023 సం.. లో సెప్టెంబర్ లో టి.ఎస్.పి.ఎస్.సి. నోటిపికేషన్ తొలిసారిగా జే. ఎల్ ఉద్యోగ .పోస్టులకు నోటిఫికేషన్ వేయడంతో బేతి మల్లేశం అనే యువకుడు పరీక్షకు హాజరై 2024 జులై లో ప్రకటించిన జే. ఎల్ ఫలితాలలో 406 మార్కులు సాధించాడు. ఆ తదుపరి రెండో వ్యక్తికి 308వచ్చాయి 98 మార్కులు వత్యాసం రావడంతో మల్లేశం జూనియర్ లెక్చరర్ (తెలుగు) లో ఫలితాన్ని నిలిపి వేస్తూ విత్ హెల్డ్ లో పెట్టడంతో మల్లేశం హైకోర్టును ఆశ్రయించారు. కోర్టువిచారణకు ప్రభుత్వాన్ని ఆదేశించడంతో ఏడు నెలల తర్వాత బేతి మల్లేశందే మొదటి ర్యాంక్ అని ప్రకటించింది. ఈ సందర్భంగా మల్లేశం తన కష్టసుఖాలను "వార్త వేదిక సూర్య" ప్రతినిధితో చరవాణిలో పంచుకున్నారు.. ఆయన మాటలలోనే...మాది జనగామ జిల్లా లింగాలగణపురం మండలం వడిచర్ల గ్రామానికి చెందిన నేను నిరుపేద పద్మశాలి కుటుంబంలో జన్మించాను ప్రాథమిక విద్య అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి, ప్రాథమికోన్నత విద్య నవాబుపేట గ్రామంలో తదుపరి 8వ తరగతి అమ్మమ్మ ఊరైన యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం లోని దత్తప్పగూడెం గ్రామంలో చదివి, 9,10 వ తరగతి మోత్కూరు ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ వెనుకబడిన సంక్షేమ వసతి గృహం (బీసీ ) హాస్టల్ లో ఉంటూ తల్లిదండ్రులు, గురువులు, చెప్పిన మాటలను వారి చెప్పిన విద్యను అనుసరించి ఇంటర్ జనగామలో ఏ.బి.వి కళాశాలలో డిగ్రీ ఏ బి వి డిగ్రీ కళాశాలలో ఇతర కోర్సులను దూరవిద్యను ఉన్నత చదువులను చదివి 2009 సం.లో డి.ఎస్.సి. నాన్ లోకల్ కేటగిరిలో పరీక్ష వ్రాసి గణితం సబ్జెక్టులో స్కూల్ అసిస్టెంట్‌గా మహా రాష్ట్రలోని ముంబైలో సెలెక్ట్ అయ్యినట్లు తెలిపారు.ఇది ఇలా ఉండగా రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ 406 మార్కులను సాధించినప్పటికీ తాను కోర్టు ను ఆశ్రయించి మొదటి ర్యాంక్ లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాను కోర్టు అశ్రయిస్తేనే విజయం బయటపడిందన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చానని తనను విద్యార్థి , నిరుద్యోగులు, తనను ఆదర్శం చేసుకొని రానున్న ఏ పరీక్ష నిర్భయంగా పరీక్షలు వ్రాసి...విజయం మన వైపు ఉంటేన్యాయస్థానాల ధ్వారా సమస్య పరిష్కరించు కోవచ్చునని అందుకు తానొక ఉదాహరణగా చెప్పుకొచ్చారు.

జె ఎల్ తెలుగులో విజయం సాధించిన ఆయనను 1997-98 ఎస్.ఎస్.సి.బాల్యమిత్రులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సకినాల సతీష్, కుంటాల శ్రీధర్, రవి కిషోర్ అభినందించారు. మల్లేశం భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## తల్లిదండ్రులను మించిన దైవం లేదు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య):**
తల్లిదండ్రులను మించిన దైవం లేదని సహజ కవి మెరుగు వెంకట దాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశా నంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాహరోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి



అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పితృల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కంటే మించిన దైవం తల్లిదండ్రులేనని అన్నారు.

తల్లిదండ్రులను పూజించడం దేవుని పూజించడంతో కంటే ఎక్కువ అని అన్నారు? ఈ కలియుగంలో తల్లి దండ్రులను పూజించడం డాక్టర్ అంబటి చేన్న కిష్టయ్య విమల దంపతులు చేస్తున్న పూజలు సంతోషకరంగా ఉన్నాయని ,వీళ్లను ఆదర్శంగా తీసుకొని సమాజం మారా లన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడి గంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా అసత్య ప్రచారాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**ప్రభుత్వ విప్, బిర్ల ఐలయ్యపై అసత్య ప్రచారాలు చేస్తే సహించం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:**
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడితే భి ఆర్ఎస్ ,బిజెపి పార్టి నాయకులు మాత్రం అబద్ధపు ప్రచారాల మీద దృష్టి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ అన్నారు . కాంగ్రెస్, బిజెపి నాయకులు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై చేస్తున్న అసత్య ఆరోపణలు, సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను ఖండిస్తూ వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మోటకొండూరు పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల నాయకులతో కలిసి వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై వారి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్న వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకముందు ఎవరైనా సోషల్ మీడియాలో నిరాధారణ ఆరోపణలు చేస్తూ పోస్టులు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. గతంలో భిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమీ లేక కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇకపైన ఎవ్వరైనా ఇలాంటి అసత్య నిరాధార ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే ఇకపై సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు,మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తూ ప్రధాని మోడీ పాలాభిషేకం

**మోత్కూరు, ఫిబ్రవరి 03 (వార్త వేదిక సూర్య):**
కేంద్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సముచితం స్థానం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోత్కూరులో సోమవారం నాడు అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పట్టణ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ 2 లక్షల నుంచి 15 లక్షల వరకు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇన్ టాక్స్ లేకుండా అవకాశం కల్పించిన ప్రధాని మోడీకి ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు సమిచితంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు కొనతం నాగార్జున రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మాజీ అధ్యక్షులు పోచంసోమయ్య



,జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,,కందుకూరి ప్రకాష్,,చేకూరి మల్లేశం, సోమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.




## బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి

**భూదాన్ పోచంపల్లి, (వార్త వేదిక సూర్య):**
పర్యాటక కేంద్రమైన పోచంపల్లి మండలానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం హైదరా బాదులో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కలసి వినతి పత్రం సమర్పించారు. పోచంపల్లి నుండి దిల్సుఖ్నగర్ వరకు రెండు షటిల్ బస్సులు, ఉప్పల్ డిపోకు చెందిన బస్సు పెద్ద రావులపల్లి వరకు, దిల్ సుఖ్ నగర్ నుండి వయా కనుముకుల మీదుగా సంగేమ్ వరకు, యాదగిరిగుట్ట డిపో నుంచి భువనగిరి , మగ్గంపల్లి బట్టుగూడెం పెద్ద రావులపల్లి , రేవనపల్లి కనుముకుల చౌటుప్పల వరకు



బస్సు కొనసాగించాలని కోరారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంత్రిని కలవడం జరిగిందని, బస్సుల సమస్య పరిష్కారం జరుగుతుందని తెలిపారు . ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంబరీష్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గ్రామస్తుల చేయూత

**వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.70,616 ఆర్థిక సహాయం అందజేత**

**మోత్కూరు, ఫిబ్రవరి 03 (వార్త వేదిక సూర్య)::** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావికి చెందిన పంగ యాకయ్య నిరుపేద కుటుంబం. యాకయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులకు గురై ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. జామచెట్లబావి- కొండాపురం వాట్సప్ గ్రూప్



సభ్యులు తక్షణమే స్పందించి విరాళంగా సేకరించిన రూ.70,616 నగదును సోమవారం మృతుని సతీమణి లక్ష్మి కి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ధబ్బేటి విజయ రమేష్, వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు బీసు భాషా (ఎల్ ఐ సి),మల్లిఖార్జున్ ,ధబ్బేటి శ్రీనివాస్,బీసు నర్సింహ్మా రాంబాబు, గనగాని నగేష్,మర్రి వెంకన్న,బొమ్మగాని బిక్షం,మడిపెల్లి కిరణ్,బీసు మల్లేష్,శోభన్ బాబు,నరేశ్,నర్సింహా,శ్రీనివాస్,మత్స్య గిరి ,మర్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపనులు ప్రారంభం

**మోత్కూరు, ఫిబ్రవరి 03,(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం నాడు బి.టి.రోడ్డు పనులు ప్రారంభమైయ్యాయి.గత మూడేళ్ళుగా రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో పట్టణ ప్రజలు గుంతలమయం రోడ్డుపై ప్రయాణిం చాలంటే క్షణం క్షణం, భయంభయంగా ఉండేది..సరిగ్గా 6 నెలల క్రిందట స్థానిక



ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరు పట్టణానికి & ప్రధానంగా రోడ్డు పనులకు 20 వేల కోట్లు కేటాయింపు చేస్తున్నాని చెప్పడం తో పాటు ఈ పనులు వేగవంతం చేయాలని ఆదేశించడంతో అధ్వాన్నంగా రోడ్డు బి.టి.రోడ్డుగా మారాయి..దీంతో వాహనదారులు, బాటసారులతో పాటు ఆర్టీసీ, డ్రైవర్లు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## లాధినేని నాగయ్య మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

**మోత్కూరు ఫ్రిబ్రవరి 03 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త లాధినేని పూర్ణ చందర్ పితృవియోగం వెంకటయ్య సోమవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పార్థీవదేహానికి పూల



మాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.




## బిజెపి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వనం అంజయ్య నియామకం

**రామన్నపేట, ఫిబ్రవరి 3(వార్తా వేదిక సూర్య):**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రామన్నపేటకు చెందిన వనం అంజయ్యను మంత్రివర్యులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వనం అంజయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య కి ధన్యవాదాలు తెలిపారు .వనం అంజయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యుడు దావునూరి వెంకటేశం, ముగ్గు నరసింహ, రమేష్, గట్కు శ్రీనివాస్ భైరబోయిన రమేష్ ,హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాపై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ స్వామీ విగ్రహ ప్రతిష్టాపన

**వలిగొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆల



యంలో గణపతి ,శివ పార్వతులు, నంది , భక్త మార్కండేయ స్వామి విగ్రహాలను వేద పండితులు శాస్త్రోక్తంగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం చేశారు. శ్రీ భద్రావతి భావనారుషి స్వాముల కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, గరిసె రవి, పలుసం సతీష్,ఏర్పుల వెంకటేశం, ఎస్కె రసూల్, నీరజ వెంకటేశ్వర రెడ్డి, పులిపలుపుల రాములు, కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళి

**వలిగొండ ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అర్రూరుగ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుంకిశాల పరమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. అనంతరం మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి నూతి



రమేష్ రాజ్ మాతృమూర్తి అండాలు దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, చిలుగూరి సత్తిరెడ్డి, పలుసం సతీష్, కంకల కిష్టయ్య, సుక్క ముత్యాలు బుర్ర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**ఆత్మకూరు (ఎం) ఫిబ్రవరి 4 (వార్త వేదిక సూర్య):** వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం, బ్రిలియంట్ పాఠశాలలో సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతీదేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. నర్సయ్య, పి.పావని కోటేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## సర్వేల్‌లో నూతన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టి,టిఫిన్ హెూటల్ ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం ఫిబ్రవరి 03, (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో నూతనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టీ,టిఫిన్ సెంటర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి మరియు మాజీ చైర్మన్ వెల్లంకి చంద్రయ్య గౌడ్ వారి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈ హోటల్ లో టీ,టిఫిన్,బిర్యాని,మీల్స్ అన్ని రకాల ఐటమ్స్ చాలా రుచికరమైన విధంగా ఉంటాయి. ఇచ్చట కుకింగ్ మాస్టర్ కుక్ చేసే విధానం, పాటించే సుభ్రమైన పద్ధతి కస్టమర్లను ఆకర్షిస్తుందని అన్నారు. అదేవిధంగా హెూటల్ యాజమాన్యానికి కస్టమర్లే దేవుళ్ళు అనే నానుడిగా ఇక్కడికొచ్చే కస్టమర్లను దేవుళ్ళు గా భావించి సర్వీస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, సింగిల్ విండో డైరెక్ట్ పగిళ్ల యాదయ్య,



ఉపాధ్యక్షులు సుక్క స్వామి, సర్వేల్ గ్రామం మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిజెపి జిల్లా నాయకులు భాస్కర్ నరసింహ, మాజీ కబడ్డీ క్రీడాకారుడు కట్కూరి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాజా అంజయ్య, బోయ నరసింహ, బోల్లమల్ల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వెనుముల శంకర్ రెడ్డి, భాస్కర్




ఈశ్వర్, వెల్లంకి నరేష్, కట్టెల సత్తయ్య, కట్టెల రామస్వామి, సుక్క మల్లయ్య, ఎల్లంకి సాయి, చర్ల మహేష్, సుక్క సందీప్, బోయ అనిల్ కుమార్ మీడియా రిపోర్టర్, వడ్డేపల్లి రాజు, వీరమల్ల సాయికుమార్, సుర్వి గోపీనాథ్ గౌడ్ , షేక్ ఎజాస్, షేక్ జమాల్, కట్కూరి శ్రీకాంత్, బాలగోని మారుతి, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### - రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం వెల్లడి

**మోత్కూరు ఫిబ్రవరి 03( వార్తవేదిక సూర్య):**
కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరొచ్చిన ఊరుకునే ప్రసక్తే లేదని వారికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం అన్నారు సోమవారం నాడు స్థానిక ఎల్.ఎన్ గార్డెన్ లో తుంగతుర్తి నియోజకవర్గం సాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సన్మానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్‌లో నికారులైన కార్యకర్తలు ఉన్నారని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు టీఆర్ఎస్ పార్టీ నుంచి కొందరు కాంగ్రెస్ లోకి వచ్చి పెత్తనం చేలాస్తున్నారని ఆరోపించారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయదని కార్యకర్తలు అధర్యపడవద్దని సూచించారు. కార్యకర్తలే మనకు వెన్నెముక లాంటి వాళ్ళని వారు లేకుంటే మనం ఈ స్థాయికి వచ్చేవాళ్ళం కాదన్నారు. నియోజ వర్గానికి తన ఎస్సీ కార్పొరేషన్ నుంచి అత్యధిక నిధులు మంజూరు చేయించి షెడ్యూల్ కులాల వారి సంక్షేమానికి పాడుపడతానని తెలిపారు.

తనను అణిచివేయాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని... ఎంత తొక్కితే అంత పెద్ద పదవిని పొందుతానని అన్నారు రానున్న స్థానిక ఎన్నికలు దృష్టి పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు బెదిరింపులకు భయపడవద్దని కష్టపడ్డ వారికి బీఫామ్ వస్తుందని వారికోసం తాను ప్రచారం కూడా నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం ప్రీతంతోపాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమితులైన పైళ్ల సోమిరెడ్డిని నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి మోత్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన వహించగా ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వల్లంబట్ల పూర్ణ చందర్ రావు,,పర్రె పాటి యుగేందర్ కాసోజు శంకరమ్మ, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు యోగానంద చారి ,కే.వెంకన్న, అంజయ్య , సత్తయ్య పాండు,రమేష్, శ్రీకాంత్ అంబేద్కర్ స్వామి తో పాటు 9 మండలాలు పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహితుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి : ఏం ఎన్ ఎస్

**సూర్యాపేట కుల అహంకార హత్యను ఖండిస్తూ ఏంఎన్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

**70 ఏండ్ల స్వతంత్ర భారతంలో ఇంకా కులం పేరిట హత్యలు జరగటం దురదృష్టం**

**ఎమ్ఎన్ఎస్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడు వినయ్ - నారాయణపెట్ జిల్లా ఇంఛార్జి లక్ష్మీకాంత్**

**మేడ్చల్/వార్తా వేధిక సూర్య:**
సూర్యాపేట జిల్లాలో కుల అహంకారంతో జరిగిన హత్యను ఖండిస్తూ మేడ్చల్ జిల్లా బాలానగర్ మండలంలోని మోతినగర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ ఎస్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడు వినయ్" పాల్గొని మాట్లాడుతూ భారతదేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించుకొని 75 సం"లు దాటిన ఇటువంటి కుల అహంకరపు హత్యలు జరగటం ఎంతో దురదృష్టకరం అని, వాళ్ళ కుటుంబానికి రక్షణ కల్పించవలిసినా బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.

ఎం ఎన్ ఎస్ నారాయణపెట్ జిల్లా ఇంఛార్జి లక్ష్మీకాంత్" మాట్లాడుతూ దీనిని పరువు హత్యగా మాత్రమే చూస్తున్నారు అని ఇది ముమ్మాటికీ కుల అహంకారంతో జరిగిన హత్యగా రాయాల్సిన చెప్పాల్సిన అవసరం ఉంది అని అన్నారు.ఇటువంటి హత్యలు మళ్ళీ జరగకుండా ప్రభుత్వం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏం ఎన్ ఎస్ సభ్యులు వెంకటేశ్వర్లు, సందీప్, బొరబండ అంబేద్కర్ వాదులు దశరతం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**వలిగొండ ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
ఉద్యోగులంత సమయపాలన పాటించాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరవు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ ఉన్న దర ఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, మండల సర్వేయర్ వద్ద పెండింగ్ లో ఉన్న ధరఖాస్తుల సర్వే పనులు పూర్తి చేయాలని, కల్యాణ లక్ష్మి షాదీ ముభారక్, ఆదాయ, కుల ధృవీకరణ సేవలలల్లో వేగం పెంచాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని లోతుకుంటలో గల కేజీవీబీ పాఠశాల



హాస్టల్ సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుకొని కోతుల సమస్యల పరిష్కారం కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## లక్ష డప్పులు వెయ్యి గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

**రామన్నపేట: ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 7వ తేదీన మహానగరంలో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శన పోస్టర్ రామన్నపేట గెస్ట్ హౌస్ లో ఆవిష్కరించడం జరిగింది.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సుక్క శ్రవణ్, కుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య కళాకారుల బృందం జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి రవి నోముల విష్ణు,మేడి రాజు మేడి అంజనేయులు, నారపాక లక్ష్మణ్, నకరికంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారని రామన్న పేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి తెలిపారు.





## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుడు అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, రాజేశ్వరి ,శైలజ, కల్పన, శిరీష, లావణ్య ,జకియా విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## కాలువలో పడి నమ్మాపురం మాజీ ఎంపీటీసీ గుండాల గోవిందు మృతి

**దేవరకొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):**



దేవరకొండ నియోజకవర్గం పీఏ పల్లి మండల పరిధిలోని ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన పీఏ పల్లి మండలంలో ఎల్లాపురం గ్రామానికి చెందిన నమ్మాపురం మాజీ ఎంపీటీసీ గుండాల గోవిందు సోమవారం నాడు బైకుపై ఎల్లాపురం నుండి పెద్దఅడిసర్లపల్లి వెళ్తుండగా పులిచర్ల కాలువలో పడి మృతిచెందినట్టు స్థానికులు తెలిపారు మృతదేవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా హాస్పిటల్ కి తరలించారు గోవిందు మృతితో ఎల్లాపురం గ్రామంలో విషాదాచార్యులు అలుముకున్నాయి






## బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొన్నే శంకర్ గౌడ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య): బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బిసిటియు విస్తృతస్థాయి సమావేశంలో నల్గొండ జిల్లా ప్రస్తుత అధ్యక్షులు కొన్నె శంకర్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తూ నిర్ణయించడం అయినది. వీరి నియామక పత్రమును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు బిసి టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసిటియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. వీరప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వై గోపాలకృష్ణ పాల్గొన్నారు. బి సి టి యు ఉపాధ్యాయులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవరకొండ నియోజకవర్గ బంజారా సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ తల్లి కేతావత్ మృతి బాధాకరం

దేవరకొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం బంజారా సంఘం అధ్యక్షులు తేల్దేవర్ పల్లి గ్రామానికి చెందిన కేతవత్ లక్ష్మణ్ నాయక్ మాతృమూర్తి కేతావత్ జంకు అనారోగ్యం కారణంగా ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ వద్య దేవేందర్ నాయక్ సోమవారం నాడు వారి భౌతిక కాయానికి పూల మాల వేసి



సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు తేల్దేవర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి నేరడుగొమ్ము మాజీ ఎంపీపీ బిక్కు నాయక్ , బాలునాయక్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**

దేవరకొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాదులో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ఆవిష్కరించారు. అనంతరం మాట్లా




డటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషోద్దీన్, డివిజన్ కోశాధికారి వట్టేపు శివకుమార్, గర్ల్స్ కన్వీనర్ నూనె జ్యోతి,కో కన్వీనర్స్ ఎన్ స్వాతి, ఎన్ వీణ,మండల కార్యదర్శి పల్లె దినేష్, పట్టణ కార్యదర్శి నాయక్ సిద్దార్థ్,కాంపల్లి భాను,నాయకులు జక్కుల హరీష్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో క్రీడల వల్ల పోటీతత్వం పెరుగుతుంది

**- గుమ్మల మోహన్ రెడ్డి**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 3(వార్తా వేదిక సూర్య): పిల్లల్లో క్రీడల వల్ల పోటీ తత్వం పెరుగుతుందని గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రాంనగర్ పార్క్‌లో కె ఎం




ఎస్ స్పోర్ట్స్ ఏరియాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శరీర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. నల్గొండ క్రీడాకారులకు నెట్ ప్రాక్టీస్ చేసుకునేందుకు మంచి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఏ బసిత్, ఎంఏ భారీ, ఎంఏ బషీర్, సమీ, మోయిజ్, సమ్మత్, జూనెద్, మోహితుల తదితరులు పాల్గొన్నారు.

# 60వ మరణానంతర నేత్రదానం...

**మరణానంతర నేత్రదానానికి విశేష స్పందన, ప్రజలలో పెరుగుతున్న అవగాహన.**

**ఒకరి నేత్రదానం ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపు ప్రధానం:**

నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 3. (వార్తా వేదిక సూర్య):
నీలా సరోజనమ్మ సోమవారం స్వర్గస్తులైనారు సాయి రక్ష హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ గౌడ్ అందించిన సమాచారంతో, వీరి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు నీలా భిక్షం, కట్టా వెంకటేష్, గట్టు ఉజ్వల్, సోమ నేతాజీ లను సంప్రదించగా, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించటానికి ఉపయోగపడే నేత్రదానానికి అంగీకరించారు. ఉ9 గంటలకు నేత్రదానాన్ని సేకరించడమైనది.

ఐ డొనేషన్ సెంటర్ కు చెందిన టెక్నీషియన్ జానీ మరియు కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల, వీరి ఇంటికి వెళ్లి, కార్నియా అను "కంటి పొర" లను సేకరించారు. మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని ఒకవేళ పార్థీవ దేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించ వచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్ష సిద్ధి లభిస్తుందని "వాల్మీకి రామాయణం, అయోధ్య కాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43" లో అలానే, అన్ని మత గ్రంథాలలో కూడా వ్రాయబడి ఉందని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ నెంబర్ 9948143299 నందు సంప్రదించవలనని కోరారు. నేత్రదానం కొరకు మమ్మల్ని 24/7 సంప్రదించవచ్చని తెలిపారు.

తమ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆగష్టు 1నుండి ఇప్పటివరకు 60 మంది పార్థివ దేహాల నుండి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో, 120 కార్నియాలను సేకరించామని వీటి ద్వారా 120 మంది కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదించడం జరిగినదని ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ , చైర్మన్ కెవి ప్రసాద్ తెలిపారు. ఐ డొనేషన్ సెంటర్ సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్, లయన్ శైలజ మాట్లాడుతూ ప్రస్తుతము ఉన్న సమాచారం ప్రకారం భారతదేశం లో 75 లక్షల నుండి 95 లక్షల మంది అంధులు ఉంటే, వీరిలో 13 లక్షల నుండి 15 లక్షల మంది కార్నియా అను కంటి పొర లేకపోవడం వల్ల అంధులు గా వున్నారని, అయితే ప్రస్తుతము మనం దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 45987 కంటి పొరలను సేకరించి కంటి చూపు తెప్పించగలుతున్నామని, కానీ ప్రతీ సంవత్సరం కొత్తగా 28409 మంది కార్నియా అంధత్వం తో రిజిస్టర్ అవుతున్నారని అందుకే నేత్రదాన ఉద్యమం మరింత ప్రచారం చేయాలని తెలిపారు.



మేనేజర్, డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటిపొర లను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కెరిటోప్లాస్టి ఆపరేషన్ చేయించి కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు.లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామెర యాదయ్య, డాక్టర్ అనిత రాణి, డాక్టర్ ప్రవీణ్ , డాక్టర్ రమేష్, ఇతర సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి , నేత్రదాతల కుటుంబ సభ్యులను అభినందించారు.

# ప్రభుత్వ ఉద్యోగుల్లో కలవరం షేక్ ఇస్మాయిల్

దేవరకొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):
రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలలు ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు వేశారు, ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సమయానికి అందడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి పాలనలో రోజువారీ కార్యకలాపాలకు మినహా పెద్ద కార్యక్రమాలు ఏవి అమలు చేయడానికి సరిపడా నిధులు లేని పరిస్థితి, అప్పులు పెరుగుతున్న దానికి తగ్గట్టు పనులు చేయకపోగా ఆదాయం సృష్టించే మార్గాలు అన్వేషించడం లేదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, ముమ్ముందు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితులు రాబోతున్నాయన్నారు.

రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం తెలంగాణను కైలాసంలో పెద్దపాము మింగినట్లు తయారయింది. రైతులకు పూర్తిగా రుణమాఫీ కాలేదు . మరోవైపు రైతు భరోసా ఇస్తారో లేదో తెలియదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి అమలు కావడం లేదు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆదాయం ప్రతి సంవత్సరం పెరిగిపోతే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తగ్గిపోతుంది 13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక తెలిపింది పరిస్థితులు ఇంకా దారుణంగా మారే అవకాశాలు ఉన్నాయి ప్రభుత్వ పాలన ఇలాగే కొనసాగితే మరో నాలుగు నెలలు గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ తెలిపారు

తెలంగాణలో ప్రస్తుతం ఉద్యోగులు పింఛన్దారులు రైతుల పరిస్థితి దయనీయంగా మారింద నీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు




నెరవేర్చలేదని ఉద్యోగులు గ్రహించారు. డి ఏ లు ఇంకా పెండింగ్లో, పిఆర్సి ఊసే ఎత్తడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం. పాత పింఛన్ విధానం మరిచిపోయారు. మరోవైపు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందించలేని పరిస్థితి ఏర్పడింది ఈ క్రమంలోనే రిటైర్మెంట్ వయసును పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది అందులో భాగంగా ఇప్పటికే విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్ల వయస్సు 60 నుంచి 65 కు పెంచింది.

ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటే ఎలాగోలా చేసి ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలకు సమానంగా చూసుకున్న రోజులను అందరూ గుర్తు చేసుకుంటున్నారని షేక్ ఇస్మాయిల్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ ఎంపికైన బొడ్డుపెల్లి కళాచారి

దేవరకొండ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గం ఉమ్మడి పీఏ పల్లి మండలంలకు చెందిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైన ఉమ్మడి పీఏ పల్లి మండలం జి. భీమనపల్లి గ్రామం నుండి కబడ్డీ రాష్ట్రస్థాయికి ఎంపికైన బొడ్డుపల్లి కళాచారి నీ గుడిపల్లి ఎస్సై నరసింహులు గౌడ్ సోమవారం నాడు ఆయనను అభినందించారు. చదువుతోపాటు ఆటల్లో రానించి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ క్రీడాకారుడు నల్గొండ జిల్లా సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకరావు కర్తయ్య గారు తెలిపారు. చిన్నతనం నుండి కబడ్డీ ఆటను ఎంతో ఇష్టంగా నేర్చుకొని రాష్ట్ర జాతీయస్థాయిలో ప్రతిభ కనబరుస్తూ ఈనెల 4,5,6,7, తేదీలలో అదిలాబాద్ లో జరగబోయే 71 వ సీనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో పాల్గొంటారు. ఆయన తెలిపారు.







# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల బిజెపి ప్రభుత్వం వివక్షత

ఎల్ బి నగర్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య):
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశానుసారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి ఎల్‌బి నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో గత 11 సంవత్సరాలనుండి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంనకు నిధులు కేటాయింపులో ప్రతి సారి పక్షపాత ధోరణి అవలంబిస్తున్నదని, గత జి హెచ్ యం సి ఎన్నికలలో బిజెపి కి ఓటువేసి గెలిపిస్తే వరదలలో బైక్ పోయిన వారికి బైక్ మరియు కారు పోయిన కారు ఇస్తామని అబద్దపు హామీలు ఇచ్చి ఎల్ బి నగర్ లో ఓట్లు వేయించుకొని గెలిచారని కానీ ఒక్క హామీ నెరవేర్చలేదని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు వేలకోట్ల రూపాయలు నిధులు ఇస్తూ, ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ అధికారంలో తెలంగాణకు బడ్జెట్‌లో కేటాయింపులు జరగకపోవడం నీచమైన చర్య అని వారన్నారు.

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి,బడంగ్ పేట మాజీ మేయర్ శ్రీమతి చిగురింత పారిజాత నరసింహా రెడ్డి,జక్కిడి ప్రభాకర్ రెడ్డి,జి హెచ్ యం సి మాజీ కో -ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి మల్లారపు శాలిని,యం డి జానిమియా,గజ్జి భాస్కర్ యాదవ్ ఈ సి శేఖర్ గౌడ్, బొక్క చెన్నా రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లాపరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన కళ్యాణ మండపం పనులను వేగంగా పూర్తి చేయాలి

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

గండిపేట్(వార్త వేదిక సూర్య):
దేవాలయాల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో రూపొందించాలన్నారు. ప్రజలకు అందుబాటులోకి వస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు కళ్యాణాలు చేసుకునే విధంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ప్రహారీ గోడ, మరమ్మత్తు పనులు, సుందరీకరణ పనులపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అక్కెం కృష్ణా, నవారు



మురళీధర్,రావుల భాస్కర్, చిన్న జంగయ్య, దాసు, అనిల్ ముదిరాజ్, సురేందర్‌ముదిరాజ్, పాండుయాదవ్, నరసింహ్మాశర్మ, రఘు, చిన్న, ఉడుత లక్ష్మి, నాగమణి, ఏ.శంకర్‌రెడ్డి తదితరులు ఆపల్గొన్నారు.



## 'సతీ లీలావతి' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. వైవిధ్యమైన ప్రాతలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'. సోమవారం ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా,సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య "ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కుతుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా నుంచే ప్రారంభిస్తున్నాం" అన్నారు.



## కన్నప్పలో ప్రళయకాల రుద్రుడు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుద్రుడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించబోతున్నాడు. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్ పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది. ఇప్పటికే కన్నప్ప నుంచి శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ ఫస్ట్ లుక్ పోస్టర్లను చిత్రయూనిట్ రివీల్ చేసింది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు.



## 'తలా' తెలుగు అండ్ తమిళ్ ట్రైలర్

రణం మూవీతో దర్శకుడుగా సత్తా చాటిన అమ్మ రాజశేఖర్ మరోసారి అద్భుతమైన చిత్రంతో వస్తున్నాడు. తలా అనే టైటిల్ తో రూపొందుతోన్న ఈ చిత్ర ట్రైలర్ కు తెలుగులో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఈ మధ్య కాలంలో ఇంత మంచి ట్రైలర్ రాలేదు అనే మాట ఇండస్ట్రీ నుంచి కూడా వినిపించింది. ఇక తాజాగా ఈ మూవీ తమిళ్ ట్రైలర్ ను వెర్సటైల్ ప్యాన్ ఇండియా యాక్టర్ విజయ్ సేతుపతి చేతల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ ను చూసిన విజయ్ సేతుపతి సైతం చాలా చాలా ఇంప్రెస్ అయ్యారు. ఓ స్టార్ హీరో రేంజ్ లో కనిపిస్తోంది మూవీ అని ప్రశంసించారు. ఇలాంటి మూవీతో డెబ్యూ ఇవ్వడం అనేది ఖచ్చితంగా రాగిన్ రాజ్ కు చాలా పెద్ద కెరీర్ ను ఇస్తుందని కితాబునిచ్చాడు. తమిళ్ లో ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి వంటి వారి నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో బిజినెస్ పరంగానూ తలా ఊహించిన దానికంటే చాలా ఫ్యాన్సీగా వెళుతోంది.

## 'ఆకాశంలో ఒక తార' పూజా కార్యక్రమాలతో ప్రారంభం

మల్టీటాలెంటెడ్, దక్షిణాది స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ సినిమా సినిమాకీ అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోతోన్నారు. దుల్కర్‌కు ప్రస్తుతం తెలుగులో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ క్రేజీ డైరెక్టర్ పవన్ సాదినేనితో సినిమా చేస్తున్నారు. లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై



సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఆకాశంలో ఒక తార' అనే టైటిల్‌ను పెట్టారు. ఇక ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, గుణ్ణం గంగరాజు కలిసి ముందుకు వచ్చారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు ఈ చిత్ర నిర్మాణంలో భాగమయ్యాయి.





## 'కర్మ స్థలం'లో నటించడంతో చాలా సంతృప్తి కలిగింది- హీరోయిన్ అర్చన

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో అర్చన శాస్త్రి, మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కర్మస్థలం అంటూ రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో కనిపించిన పాత్రలు, ఆ పోస్టర్‌ను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ఇక అర్చనా లుక్, గెటప్ ఈ పోస్టర్‌లో హైలెట్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్‌లో అమ్మవారి షాడో కనిపించడం చూస్తుంటే.. ఈ చిత్రానికి ఏ రేంజ్‌లో వీఎఫ్ఎక్స్‌ను వాడారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన అనంతరం.. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ.. 'మహిషాసుర మర్ధిని కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. ఇంత మంచి సబ్జెక్ట్‌ని, కర్మ స్థలం వంటి అద్భుతమైన టైటిల్‌తో సినిమాను తెరకెక్కించిన రాకీ కి థాంక్స్. కథను చెప్పేందుకు వచ్చినప్పుడు రాకీని చూసి కొత్త వాడు కదా.. ఎలా తీస్తారో అని అనుకున్నాను. కానీ కథను అద్భుతంగా నెరేట్ చేశారు. కథను చాలా మంది అద్భుతంగా చెబుతారు. కానీ దాన్ని తెరపైకి తీసుకురావడంలో తడబడుతుంటారు. కానీ నిర్మాత శ్రీనివాస్ సహకారంతో దర్శకుడు సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. క్వాలిటీ పరంగా ఈ మూవీ పాన్ ఇండియ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమా పట్ల చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నాను. ఈ మూవీ నాకు చాలా ప్రత్యేకం. నా హృదయానికి ఎంతో దగ్గరైన చిత్రమిది. ఫస్ట్ లుక్ అద్భుతంగా ఉంది.

## 'ఇట్స్ కాంప్లికేటెడ్' అంటున్న సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ చిత్రం కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్‌స్టెంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీ పై ఒక రిఫ్రెషింగ్ టేక్, ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వద్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు, రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డిజిటల్ లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది – ఈ సినిమా టైటిల్‌ను 'ఇట్స్ కాంప్లికేటెడ్'గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్ కి పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. రానా దగ్గుబాటి, సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పెరెపు ఓ హిలేరియస్ వీడియోతో ఈ అనౌన్స్‌మెంట్ చేశారు. ప్రమోషనల్ యాక్టివిటీస్ గురించి కూడా హింట్ ఇచ్చారు.





## 'కాంత' ఇంటెన్స్ ఫస్ట్ లుక్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్,ప్రఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ భాగస్వామ్యంతో, సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన మల్టీ లింగ్వెల్ ఫిల్మ్ "కాంత"ను నిర్మిస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్ లో నటించగా, భాగ్యశ్రీ ఫీమేల్ లీడ్ గా, సముద్రఖని కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంత ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దుల్కర్ సల్మాన్ 13 సంవత్సరాల చిత్ర పరిశ్రమలో అద్భుతమైన ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేశారు. నిర్మాతలు విడుదల చేసిన రెండు పోస్టర్లు దుల్కర్ సల్మాన్ ను కొత్త హెయిర్ స్టైల్ తో కూడిన సూట్ లో అద్భుతంగా, ఇంటెన్స్ అవతార్ లో చూపిస్తున్నాయి. ఒక పోస్టర్ లో ఆయన సిగరెట్ తాగుతున్నట్లు, మరొక పోస్టర్ లో ఆయన ఫెరోషియస్ ఎక్స్ ప్రెషన్ తో కనిపించారు. 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన "కాంత" ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ 2012లో అరంగేట్రం చేసినప్పటి సక్సెస్ ఫుల్ గా కెరీర్ ని కొనసాగిస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**